ECHOES
శ్రీ రామచంద్ర మిషన్®
డిసెంబర్ 2014
ప్రత్యేక స్మారక సంచిక

# శ్రీ పార్థసారథి రాజగోపాలాచారి

**24 జూలై 1927 – 20 డిసెంబర్ 2014**

## అనేక వైభవాల శకం



"నేను మళ్ళీ మళ్ళీ చెప్పవలసినదేమిటంటే, నేను మాస్టర్ అన్న ఎరుక నాకెప్పుడూ ఉండేది కాదు. నేను మాస్టర్‌ను అన్న స్పృహ ఉండి ఉంటే నేను పనికిరానివాడినై ఉండేవాడిని, మాస్టర్‌గా అయోగ్యుడనై ఉండేవాడిని. నేను నా బాబూజీ మహారాజ్ శిష్యుడిగా, ఆయన పని చేస్తూ, ఆయనిచ్చిన పనికి అనుగుణంగా, ఆయన ఆదేశానుసారంగా పనిచేస్తూ ఉన్నాను.

...నేను మాస్టర్ వద్ద నుండి సందేశాలను అందుకుంటూ ఉంటాను. నీవు నన్ను కలిసే సమయం ఇంకా రాలేదు ఎందుకంటే, నువ్వు చెయ్యవలసిన పని ఇంకా ఉంది అంటున్నారు. కాని నువ్వు వచ్చినప్పుడు మాత్రం ఇలా స్వాగతిస్తాం, అలా స్వాగతిస్తాం, ఆ తరువాత మనం ఇతర లోకాలకు బయలుదేరుదాం!! అంటారు. నాకు సంతోషంగా ఉండాలో లేక విచారంగా ఉండాలో తెలియడం లేదు."

విశ్వ వ్యాప్త ప్రసారం, 26 అక్టోబర్ 2014, చెన్నై , ఇండియా.

# గౌరవనీయులైన కమలేష్ డి. పటేల్ గారి సందేశం



మనమంతా వ్యక్తిగతంగా అనుభవించిన, అనుభవిస్తూ ఉన్న దిగ్భ్రాంతిని మాటలలో వ్యక్తపరచడం కష్టం. ఎలాంటి ఓదార్పు మాటలు మనలను ఓదార్చడానికి సరిపోవు. ఈ మిషన్‌లో మన మాస్టర్ ఒక అభ్యాసిగా, ఒక ప్రశిక్షకుడిగా, ఒక మాస్టర్‌గా తన జీవితకాలంలో అలసట లేకుండా సేవచేస్తూ యాభై సంవత్సరాలు పూర్తిచేసారు.

ఆయన జీవితం ఒక నిజమైన కర్మ యోగికి ఉదాహరణగా నిలుస్తుంది. ఆయన జీవితం అన్నిస్థాయిలలో బాధ, దు:ఖములతో నిండి వుంది. ఆయన జీవితంలో కనీసం ఒక్క క్షణం కూడా ప్రశాంతత లేదు. ఆ ఉన్న కొద్దిపాటి ప్రశాంతతకూడా ఏదో ఒక కారణము చేత నశించిపోయేది. ఆయన కోరుకొన్నదంతా మనందరి మధ్య సామరస్యతను మాత్రమే.

మనలోను, మన మధ్య కూడా సామరస్యం కొరవడడం విచారకరం. కనీసం ఇప్పుడైనా మనం విభేదాలు లేకుండా మెలుగుతామని, వారికి వాగ్ధానం చేయగలగాలి. అభిప్రాయభేదాలుండుట మంచిదే, అవి గొప్ప అభిప్రాయ విమర్శలే కావచ్చును, కానీ అవి ఒకరి పట్ల ఒకరికి వ్యాఘ్రుతను, అయిష్టతను రేకెత్తించే స్థాయికి ఎదగకూడదు. మనమందరమూ సోదరీసోదరులం అని గుర్తుంచుకోవాలి.

మనం పేరు, ప్రఖ్యాతుల కోసం చూడకూడదు. సహజమార్గం, ఒక ఉమ్మడి లక్ష్యమును చేరుకొనడానికి మౌనంగా నిరంతరము పని చేస్తున్న ఒక అనామిక సంస్థ. మన సంస్థ ఐకమత్యమున్న ఒక సంస్థగా భవిష్యత్తులో గుర్తించబడుతుందని తేజోమయ లోకంనుండి బాబూజీ మహారాజ్ మళ్ళీ మళ్ళీ చెబుతూనే వున్నారు. అది మనతోనే మొదలవ్వాలి.

మన హృదయాంతరాలలో, ఆ దివ్యత్వపు ఉనికిని ఇనుమడించుకోవడం ఎంతో గొప్పవిషయమైతే, మనలో అంతర్గతమైన ఆ దివ్యత్వాన్ని మన ప్రవర్తన ద్వారా, చేష్టల ద్వారా బహిర్గతం చేయడం అంతకంటే గొప్ప విషయం.

మనం అభ్యాసులుగా, భక్తులుగా, ప్రేమికులుగా, శిష్యులుగా, కర్తవ్య నిర్వహణ చేసేవారిగా, స్వచ్ఛంద సేవకులుగా, ప్రేమానుగ్రహములు పొందుటకు అర్హులమైనవారిగా, ఇంతకంటే మంచి ప్రపంచాన్ని చూడాలని కలలు కనే వారిగా, ఆయన ప్రేమ మరియు సంరక్షణ పొందుటకు అర్హత గల వారిగా దీక్ష పూనలి. మనమందరం ఐకమత్యంగా కలసికట్టుగా ఎదగడం ఆయన కల, దాని కోసం త్వరితగతిన మనం మార్పు చెందడం మన జీవిత లక్ష్యంగా నిర్ధారించుకొని, ఆ ప్రయత్నంలో భాగంగా, మన భవిష్యత్‌ను మార్చే ప్రణాళికలో గురు పరంపరకు మనందరం సహకరించాలి.

ఆయన ప్రణాళికను హృదయ పూర్వకంగా పూర్తి చేయడాన్ని కొనసాగిస్తామని నిర్ణయించుకొని, ఆయనను సంతోషంగా ఉంచుతామని మన ప్రియతమ గురుదేవులకు వాగ్ధానం చేద్దాం. మనందరం శిష్యులుగా, మంచి భక్తులుగా, మంచి ప్రేమికులుగా, మంచి స్వచ్ఛంద సేవకులుగా, చాలా మంచి వారిగా, ఇంకా మంచివారిగా తయారవుతామనే ఒక చిన్న ప్రతిపాదనను గురుదక్షిణగా మన ప్రియతమ గురువర్యులకు సమర్పించుదాం.



## భవిష్యత్తువైపు చూడటం

సుదీర్ఘ, బాధాతప్త అనారోగ్యానంతరం 2014, డిసెంబర్ 20వ తారీఖు రాత్రి నా మాష్టర్ ఈలోకాన్ని విడిచిపెళ్ళారనే విషాదవార్తను వినగానే, మణపక్కం ఆశ్రమానికి బయలుదేరాను. ఆశ్రమంలోకి ప్రవేశిస్తూనే వాతావరణంలో స్తబ్ధతను, ప్రశాంతతను అనుభూతి చెందాను. అప్పటికే అక్కడికి చేరుకున్న అభ్యాసీలు నిశ్శబ్దంగా ఉండి, మాష్టర్ ఈ ప్రపంచాన్ని విడిచిపోయారన్న వాస్తవంతో మౌనంగానే రాజీపడుతున్నట్లు కన్పించారు. తదుపరి రెండు రోజులలో భారతదేశపు అన్ని ప్రాంతాల నుండి సుమారు ఇరవైఐదు వేలమంది అభ్యాసీలు, అలాగే విదేశాలనుండి ఎంతోమంది మాష్టర్ గారి భౌతిక కాయాన్ని దర్శించుటకు మణపక్కం ఆశ్రమానికి పరుగున వచ్చారు.మాష్టర్ భౌతికకాయాన్ని వారి పడకగదికి వెలుపలఉన్న హాల్లో దర్శనార్థం ఉంచారు. అభ్యాసీలు కన్నీళ్ళతో, పొంగుతున్న దుఃఖంతో మౌనంగా ముందుకు సాగుతుండగా, మాష్టర్ గారు ముందుగాచేసిన సూచనల ప్రకారం ఆదిశంకరచార్యుల గురుపాదుక స్తోత్రం ఆలాపించబడింది. ఆ స్తోత్రపు మొదటి చరణం ఇలా ఉంటుంది:

*గురువు పట్ల విధేయతతో కూడిన భక్తి అనెడి నావలో అంతులేని సంసారసాగరాన్ని దాటగలం,*
*సర్వసంగపరిత్యాగపు విలువైన రాజ్యానికి దారి చూపుతున్న ఓ ప్రియగురువా,మీపవిత్రపాదాలకు ప్రణమిల్లుతున్నాను.*

డిసెంబర్ 22 మధ్యాహ్నం మన ప్రియతమ మాష్టర్ గారి పార్థివ శరీరానికి బీసెంట్ నగర్ స్మశానవాటికలో దహనసంస్కారం జరిగింది. అలా మన జీవితాలలో అంతులేని శూన్యత్వాన్ని నింపుతూ ఈ భూమ్మీద మాష్టర్ గారి జీవితపు మహోన్నతగాథ ముగిసింది.

### వారు మనకు నేర్పిన పాఠాలు

మాస్టర్ తమ జీవితంలో మరియు మన నుండి తాము వీడ్కోలు పొందిన రీతిలో కూడా మనకు మానవజీవితపు అస్థిరత్వాన్ని అంగీకరించమని, మనకు లభించిన విలువైన సమయాన్ని మన ఆధ్యాత్మిక ప్రగతికి వినియోగించమని మరియు దివ్యస్మరణలో సేవచేస్తూ మరెంతో ఉన్నతంగా ఎదగమని ఎన్నో పాఠాలను బోధించారు. అంతకంటే ఎక్కువగా, దేనిని ఆశించకుండా, ఆక్షేపణ చేయకుండా మానవజీవితం తన జాగరూక స్థితి లో మనకు అందించే వాటన్నిటినీ స్వీకరించాలని బోధించారు. ఆయన వీటన్నిటి సంగ్రహంగా ఉండడంవలన మనకు ఆదర్శప్రాయులుగా, మన లక్ష్యంగా అయ్యారు.

మహనీయులైన మాస్టర్ గారి నిష్క్రమణ వారి శిష్యులపై తప్పక తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది,వారి అంతరంగంలో శూన్యాన్ని ఏర్పరుస్తుంది. అయినప్పటికీ, మూడు దశాబ్దాలుగా మన ప్రియతమ మాష్టర్‌గా ఉన్న చారీజీ మహరాజ్ తమ ఎడబాటును భరించేట్లుగా అభ్యాసీల హృదయాలను తయారు చేసినట్లు కన్పిస్తున్నది. గత రెండేళ్ళుగా ఆయన శారీరకబాధలు తారస్థాయికి చేరి, పలుమార్లు జీవితపు అంచులవరకు వెళ్ళినప్పుడు, వెనక్కివచ్చి తమ పనిని తమ మాష్టర్ పట్ల విధేయతతో పట్టుదలగా చేసారు. ఆ సందర్భాలలో "నేను తలుపు దగ్గరకు వెళ్ళానుకాని అది తెరుచుకోలేదు, పైగా నాపని ఇంకా పూర్తికానందున వెనక్కి వెళ్ళి ఆపనిలో ఉండమని తెలిపింది" అని ఆయన చెప్పారు. కొన్ని నెలల క్రితం మేము మాష్టర్‌గారి కాటేజి వరండాలో కూర్చున్నప్పుడు ఆయన," నేను వారసుడిని నియామకం చేసిన కారణంగా ఇప్పుడే వెళ్ళలేను ఎందుకంటే, అతడు పనికి సిద్ధంగా ఉన్నప్పుడు మాత్రమే నేను వెళ్ళగలను" అన్నారు.

### బాధలు,కష్టాలు– వారి ప్రగతికి సోపానాలు

గత సంవత్సరం, క్యాన్సర్ తన శరీరాన్ని నష్టపరచి, శారీరక బలం లేకుండా చేసినప్పుడు కూడ పని చేయడానికి ఆయన ప్రయత్నించారు. తరచుగా నొప్పులు, జ్వరం, ఇన్ఫెక్షన్లు ఆయనను బాధించడం, ఆహారం తీసుకోవడం క్రమంగా తగ్గడంతో ఆయన మంచం పట్టారు. అయినప్పటికీ గేటు దగ్గర తన కోసం ఓపికగా వేచియున్న అభ్యాసీలకు దర్శనం ఇవ్వడానికి పడకగది నుండి బయటకు తన చక్రాల బండిలో తీసుకెళ్ళమని అడిగేవారు. ఈ దశలో కూడ ఆయనలో చమత్కార ధోరణి తగ్గలేదు. చాలారోజులు పడకమీదే గడిపిన తర్వాత ఆయనను చక్రాలకుర్చీలోనికి మార్చినప్పుడు, ఆయన సోదరులు కమలేష్ పటేల్ గారితో "ఇప్పుడు నేను చైర్మన్‌నయ్యాను" అని చమత్కరించారు.

వృద్ధాప్యాన్ని సాహసంగా తీసుకొని, తమ అభ్యాసీలలో ఆశను, నమ్మకాన్ని చొప్పించి, జీవితపు దురదృష్టాలను ఎదుర్కొనేరీతిలో వారిని బలోపేతులను చేయు ఒక మాస్టర్‌కు ఉండవలసిన ఆత్మస్థైర్యం అది. ఆయన దృష్టిలో బాధ అనేది గొప్పతనపు మహోన్నత శిఖరానికి చేర్చు నిచ్చెన. తన బాధలు అభ్యాసీలప్రేమను తనవైపుకు ఆకర్షిస్తాయని కూడ చెప్పారు.

ఆయన మామూలుగా స్పృహతో జీవిస్తున్న చివరి రోజుల్లో,

అంతకంతకూ తీవ్రమవుతూఉన్న వారి బాధలను గురించి నా ఆతృతను పంచుకోవాలని అనిపించింది. "మీరు బాధ పడుతూవుంటే మీబిడ్డలుగా మేమూ బాధ పడుతాం" అని వారితో అన్నాను. "అది నిజం కాదు, కేవలం సందర్భాన్ని బట్టి బిడ్డలు బాధపడతారు, తల్లిదండ్రులు ఎల్లప్పుడూ బాధపడతారు" అని మాస్టరు చెప్పారు.



ఇటీవల, వారు అనారోగ్యముతో మంచంలో వున్నప్పుడు మాటల సందర్భంలో, ఒక ప్రముఖ కంపెనీలో భాగస్వామిగా వున్న ఒక సోదరుని గురించి మాస్టర్ ప్రస్తావించారు. అప్పుడు నేను "మేము కేవలం మీ భాగస్వాములమే, కాని మీ బాధలో కాదు " అని అన్నాను. "అది సాధ్యం కాదు. బాబూజీ గారు విస్పర్స్‌లో చెప్పినట్లు "అది అలాగే జరుగుతుంది" " అని మాస్టర్ బదులిచ్చారు. ఒకసగటు వ్యక్తి కన్నా ఎక్కువగా మీరు బాధ పడ్డారు, అని నేను అనగా, దానికి వారు "అది వాస్తవమే, నేను చిన్నపిల్లవాడిగా వున్నప్పుడే అది ప్రారంభమైనది." అన్నారు.

మాస్టర్ల భాధలు, ఒక మహోన్నతమైన ఉద్దేశం కొరకే అన్నట్లుగా వుంటాయి. మానవ పరిణామ మహోన్నత దశను పొందుటకు, చారీజీ గారికి ఇటీవలి బాధల చివరి దశ (ఫైనల్ స్టెప్) అవసరం అని బాబూజీ గారు తన విస్పర్స్ సందేశం డిసెంబరు 10, 2014 వ తేదిన చెప్పారు. సుమారు 1985 ప్రాంతములో "నాడి శాస్త్రము (తాటిఆకులపై భవిష్యత్‌ను గురించి రచించి, భద్రపరచబడిన విజ్ఞానము) ప్రకారము ఇంతవరకూ ఏ మానవుడూ సాధించలేని ఆధ్యాత్మిక శిఖరాలను తను సాధిస్తాడని" చెప్పారు.

## మాస్టరు నుండి ఊరట కలిగించిన సందేశము

వారు మహాసమాధి చెందిన 24 గంటల్లోనే, ఆయన బాధలన్నీ తొలగిపోయినవని, డిసెంబర్ 21వ తేదిన మాస్టర్ తేజోమయలోకం నుండి సందేశం పంపించారు. బాబూజీ మెమోరియల్ ఆశ్రమం, మణపక్కం కు హుటాహుటిన తరలివచ్చిన వేలకొలది అభ్యాసీలలో, కొందరితో మాట్లాడి, నేను సేకరించిన విషయం ఏమిటంటే "చివరికి మాస్టరుగారి బాధలన్నీ అంతమై పోయినవని వారందరూ కూడా భావించారు. మాస్టరు ఎడబాటుతో వారు కన్నీటి పర్యంతమై వున్నప్పటికీ, ఆ సంఘటన గురించి వారినుండి ఎలాంటి ఫిర్యాదు లేదు. తన సుదీర్ఘమైన, భరింపలేని అనారోగ్యంతో మాస్టరు గారు ఈ అంగీకరించే పైఖరిని వారిలో పెంపొందించారు.

విస్తారమైన బోధనలను మాస్టరు గారు ఇక్కడ వదలి వెళ్ళారు. అనుసరించవలసిన సహజమార్గపు స్వచ్ఛతను, శీలనిర్మాణం, అందరి పట్ల ప్రేమ మరియు సుహృద్భావం, అభ్యాసీలమధ్య, మరీ ముఖ్యంగా కార్యనిర్వాహకులమధ్య పరస్పర అవగాహన మరియు సోదరత్వం గురించి, వారు నిర్విరామంగా పదేపదే నొక్కిచెప్పారు. ఆయనమీద మనకున్న ప్రేమకు నిదర్శనంగా ఈ సవాళ్ళను అంగీకరించి, వాటికి పరిష్కారాల్ని కనుగొనే గట్టి ప్రయత్నం చెయ్యాలి.

## ఆయన ప్రతినిధిగా ఉన్నవారు

అదే సందేశంలో ఓదార్పుతో "ఆత్మవిశ్వాసంతో భవిష్యత్ పైపు చూడండి" అని అన్నారు. అభ్యాసీలు అనాథలు కారు. మనలనందరినీ ఈ జీవితం ద్వారా ముందుకు నడిపించుటకు మరియు గొప్ప మాస్టర్ నివసించే లోకంలోనికి తీసుకొని పోవుటకు, మాస్టరు తన ప్రతినిధికి శిక్షణనిచ్చారు మరియు వారి పనిని కొనసాగించుటకు కావలసిన శక్తిని ఇచ్చారు.

బాబూజీ వారసునిగా 1980 లలో మాస్టరు ఎదుర్కొన్న కష్టాలను నేను చూశాను. మేము మాస్టర్ గురించి అడిగినప్పుడు, "మాస్టరు" అంటే ఒక పేరు కాదు, రూపం లేక గుణం కారాదు. కానీ వెనుకవున్న మూల సారమై వుండాలి, అని వారు స్పష్టత నిచ్చేవారు. 1980 లో, షాజహానుపూరు లో, బసంతపంచమి ఉత్సవం జరుగుతున్న సమయంలో, వ్యతిరేకశక్తులు, మరియు సందేహ మనస్కులు చుట్టుముట్టినప్పుడు "మీరు బాబూజీ కోసం ఆశ్రమంలోని వారి సమాధిని చూడరాదు, కానీ వారు ఎవరిలోనైతే సజీవ సమాధి అయినారో ఆయన కోసం చూడాలి" అని చాలా స్పష్టంగా చెప్పారు. "మాస్టరు ఎప్పుడూ మరణించరు". ఇదే వారు వారి జీవిత కాలమంతా మనకు బోధించారు. వారు శాశ్వతం మరియు సజీవ గురుదేవుల రూపంలో మన మధ్యలో జీవిస్తారు.

ఎ.పి.దురై.

## స్మృత్యాంజలి

శ్రీ పార్థసారథి రాజగోపాలాచారి గారు చెన్నైకి దగ్గర వాయలుర్ పట్టణం లో జులై 24, 1927 న జన్మించారు. నలుగురు తోబుట్టువులలో ఆయన పెద్దవారు. ఐదు సంవత్సరాల లేత వయసులో వారు తమ తల్లిని కోల్పోయారు. వారి తండ్రిగారి ప్రేమ, క్రమశిక్షణలతో పెరిగి పెద్దవారు అయ్యారు. వారి తండ్రిగారు పిల్లలందరికీ కళలు, క్రీడలు, జీవితపు విలువలతో కూడిన సంపూర్ణమైన విద్యని అందించారు. పార్థసారథి గారు తమ తల్లి మరణాన్ని ఎంతో ధైర్యంతో ఎదుర్కొంటూ ఒక విశేషమైన వ్యక్తిగా ఎదిగారు.



ఫార్థసారథి గారు బెనారస్ హిందు విశ్వవిద్యాలయం నుండి సైన్స్‌లో పట్టభద్రులయ్యారు. వారు సంగీతాభ్యాసంతో పాటు పుస్తకపఠనం మీద ఎంతో మక్కువ పెంచుకున్నారు. వారు తమ ఐదవ ఏటనుండే తమలో అంతర్గతంగా ఆధ్యాత్మికతపై ఉన్న మక్కువని పెంచుకున్నారు. ఇరవై ఐదు సంవత్సరాల వయసు వచ్చేసరికి హిందూ, క్రైస్తవ మరియూ ఇతర మతాలు, యోగా, మరియూ ఇతర నిగూఢమైన విషయాల మీద గట్టి పునాదిని ఏర్పరచుకున్నారు.

వారి వివాహం 1955లో సులోచన గారితో జరిగింది. కొన్ని సంవత్సరాల తరువాత వారి కుమారుడు కృష్ణ జన్మించారు. భార్య సులోచన, కుమారుడు కృష్ణ, కోడలు ప్రియ, మనుమడు భార్గవ, మనుమరాలు మాధురి తో కలిసి ప్రేమతో ఉమ్మడి కుటుంబంగా చెన్నై అల్వార్‌పేట్ లోని "గాయత్రీ" లో నివసించారు. 1955 నుండి 1985 వరకు టి.టి.కె సంస్థలలో వివిధ హోదాలలో పనిచేసి కార్యనిర్వాహణాధికారి (ఇలీంఇబీబితిలం ఆతిఫెంఇబినీఫ) స్థాయికి ఎదిగారు.

1964వ సంవత్సరంలో వారు సహజమార్గ సాధనా పద్ధతికి పరిచయం చేయబడ్డారు. వారు తమ గురువు గారైన షాజహన్‌పూర్‌కి చెందిన శ్రీ రామచంద్రజీ మహారాజ్ – అందరూ ఆప్యాయంగా పిలిచే బాబూజీ గారిని కలుసుకున్నారు.

బాబూజీ గారి ప్రేమోపదేశాలతో వారికి ఆధ్యాత్మిక సాధనపై ఒక స్పష్టమైన దిశ నిర్దేశం కలిగింది. వారు ఆధ్యాత్మిక సాధన పట్ల అభిలాష తోపాటు, బాబూజీ పట్ల నిస్వార్థమైన ప్రేమని పెంచుకుని బాబూజీ కి అత్యంత ప్రియ శిష్యులయ్యారు. బాబూజీ వారిని తూర్పు దేశాల హృదయం (Eastern heart) పాశ్చాత్య ఆలోచనలు (western mind) కలిగిన వ్యక్తిగా అభివర్ణించారు. వారు జిజ్ఞాసులకు సహజ మార్గ రాజ యోగ పద్ధతిని అందిచడంలో బాబూజీకి అలసట లేకుండా సహాయపడేవారు. వారు బాబూజీతో కలసి దేశ విదేశాలలో పర్యటించి శ్రీ రామ చంద్రా మిషన్ సంస్థ కార్యకలాపాలలో సహకరించేవారు.

వారు 1970 నుండి 1982 వరకూ సంస్థ కార్యదర్శిగా (General Secretary) సేవలందించారు. 1974 వ సంవత్సరంలో బాబూజీ తమ తదనంతరం వారిని తమ ఆధ్యాత్మిక వారసునిగా, సంస్థ అధ్యక్షుడిగా ప్రకటించారు. 1983 వ సంవత్సరంలో బాబూజీ మహా సమాధి చెందారు. బాబూజీ తమ ఆధ్యాత్మిక సంపదని పార్థసారథి గారికి ధార పోశారు, తద్వారా వారు శ్రీ రామ చంద్రా మిషన్‌కి మూడవ గురువు అయ్యారు. అప్పటికే సంస్థ భారత దేశంలో మరియూ విదేశాలలో అభివృద్ధి చెందుతోంది.



1983 నుండీ ముప్పై ఒక్క సంవత్సరాలపాటు చారీజీ గారు తమ గురువు గారి ఆశయాన్ని నెరవేర్చడానికి జిజ్ఞాసులకు ఆధ్యాత్మిక సాధనలో మార్గనిర్దేశం చేస్తూ, సంస్థని అభివృద్ధి చేశారు. వారి కృషి ఫలితంగా ఇప్పటికి నూటపది దేశాలనుండీ రెండు లక్షల మంది, సహజ మార్గ సాధన చేస్తున్నారు. వారి అద్భుతమైన, ఆకర్షణీయమైన వ్యక్తిత్వం, ఆకర్షణీయమైన సరళత్వం, విస్తృతమైన విజ్ఞానము, స్వచ్ఛత, సంరక్షణ మరియు సంపూర్ణమైన మానవత్వం ప్రపంచంలో అందరి ఆధ్యాత్మికాభిలాషులను ఆయన చెంతకు చేర్చుతున్నవి.

పలు రంగాలలో వారికున్న మహోన్నతమైన నైపుణ్యత వారి

ఆధ్యాత్మిక జీవితం ద్వారా వ్యక్తమవుతుంది. అందువలన వివిధ రకములైన జీవనశైలి గల ఆధ్యాత్మిక జిజ్ఞాసులందరూ సహజంగానే వారి పట్ల ఆకర్షితులయ్యారు. ఉపనిషత్ కాలం నాటి విషయాలను సైతం ఈనాటి నవీన ప్రపంచంలో చాలా వాస్తవ శైలిలో వారు పున:సృష్టించినారు. లక్ష్యం పట్ల ఏకమానసిక వైఖరి, గురువు పట్ల వారికున్న నిబద్ధత, పనిచేయుటలో వారికున్న అపరిమితమైన శక్తి మరియు అలుపెరుగని నిస్వార్థ సేవ ద్వారా వారందించిన అసాధారణమైన ఆధ్యాత్మిక సేవ ఒక విధంగా ఈ తరంలో అసమానమైనదని చెప్పవచ్చు. లెక్కలేనంతటి ఆధ్యాత్మికాన్వేషకులకు ఉన్నత జీవిత లక్ష్యం వైపు జాగ్రత్తగా మార్గదర్శకత్వాన్నిస్తూ అనంతమైన, విశ్వాంతరాళమైన ప్రేమ ద్వారా తనదైన ప్రత్యేకమైన సరళిలో దానికొక ప్రత్యేకమైన భాష్యాన్ని వారిచ్చారు. అన్నిరకాలుగా పరిపూర్ణమైన మరియు సమతుల్యమైన వారి జీవితం, అన్ని కాలాలలోనూ మానవాళికి స్ఫూర్తినందించే విధంగా పనిచేస్తుంది. ఈ సంస్థలో 50 సంవత్సరాల తరువాత డిసెంబరు 20 తారీఖు 2014 వ సంవత్సరం వారి ఎడబాటుతో ఒక శకం ముగిసింది. వారు పదే పదే నొక్కి వక్కాణించినట్లుగా ఈ *గురుశిష్యుల* బంధం శాశ్వతమైనది, కాలం చేత అది ఎన్నటికీ మసకబారనిది, లేక ఈ జీవిత నైతికతతో ఎప్పటికీ రాజీ పడనిది. వారితో మనకున్న ఈ శాశ్వత బంధంపట్ల గల విశ్వాసంతో ఈ ప్రపంచం నుండి అశ్రుపూరితంగా మేము వారికి వీడ్కోలు పలుకుతున్నాము.

కాంతి కేంద్రాలుగా సేవలందిస్తున్న 120 పైచిలుకు ఆశ్రమాలు, రీట్రీట్ కేంద్రాలు, శ్రీ రామచంద్ర మిషన్ మరియు సహజమార్గ ఆధ్యాత్మిక ఫౌండేషన్, మానవాళికి శాశ్వత ప్రామాణికంగా సేవలందించే బాబూజీ గారి బోధనలు, వారి మహోన్నతమైన జీవితాన్ని ఆధారంగా రూపొందించబడిన బోధనా వ్యవస్థ చేత, ఆధ్యాత్మిక శక్తితో నింపబడిన వాతావరణంలో, ఉన్నత శ్రేణికి చెందిన విద్యనందిస్తూ మంచిగా నిర్వహించబడుతున్న పాఠశాల మరియు ప్రపంచవ్యాప్తంగా విస్తరించిఉన్న వారి ప్రేమ చేత ఒక్కటిగా ఉన్న సహోదర ఆధ్యాత్మికాన్వేషక సమూహము, మరియు అతి ముఖ్యంగా నిరంతరంగా ప్రవహించే ప్రేమను ప్రసరింపజేసే వారి ఆధ్యాత్మిక వారసులు శ్రీ కమలేష్ డి పటేల్ గారు, వారియొక్క ఈ శాశ్వత పరంపర లో మిళితమై ఉన్నారు. ఈ సహజ మార్గంలో ప్రేమను పొందినవారు ప్రేమ గా మారతారు. మరియు ఈ జీవితాన్ని వదిలి వెళ్ళేటపుడు ప్రేమను వదిలి వెళతారు అని వారొకమారు చెప్పడం జరిగింది.

వారి కుమారుడు కృష్ణ, కోడలు ప్రియ, మనుమడు భార్గవ, మనుమరాలు మాధురి మరియు వారి ఆధ్యాత్మిక వారసుడు శ్రీ కమలేష్ జీ పటేల్ గారిని వదిలి వెళ్ళారు.

వారి స్ఫూర్తి, వారి అంతరంగిక ఉనికి, మనలో కొనసాగుతూ వారి దివ్య సామ్రాజ్యంలోనికి తిరిగి వారి వద్దకు చేరుకునే విధంగా, ఒక జ్యోతి వలె మనలను ముందుకు నడిపించాలని, ప్రేమతో, కృతజ్ఞతతో మరియు భక్తితో వారిని ప్రార్థిస్తూ వారి దివ్య పాదపద్మములకు ప్రణమిల్లుతున్నాము.

*ఓం శాంతి శాంతి శాంతి*



## మణపాక్కంలో

ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని కేంద్రాలలో గురువర్యుల మహాసమాధి వార్త విస్తరించగానే, అభ్యాసులందరూ దిగ్భ్రాంతికిలోనై, తమ జీవితాలకు కేంద్ర బిందువైన గురువర్యులకు చివరిసారిగా నివాళులర్పించడానికి బయలుదేరారు.



గురువర్యుల కాటేజ్ వైపుగా ఆశ్రమముచుట్టూ, నిశ్శబ్ధముగా, వేల సంఖ్యలో అభ్యాసులు వరుస క్రమంలో నిలబడి, తమకు తండ్రి, తాత, సోదరుడు, స్నేహితుడు, అన్నింటిని మించి, తమ హృదయమును తట్టిన అభ్యాసులందరి పరితప్త హృదయాలకు మార్గదర్శకుడు అయిన తమ ప్రియతమ గురువర్యుల భౌతిక దేహమును కడసారిగా చూసుకొనడానికి బారులు తీరారు. అంకితభావము గల స్వచ్ఛంద సేవకులు, అత్యంత ప్రేమతో, శ్రద్ధతో ప్రతి ఒక్కరికీ నీటిని, పండ్లను అందించి, ఆశ్రమానికి వచ్చిన అతిథులనందరినీ ఆదరించారు.

ఆత్మీయతతో కూడిన స్వరంతో మనందరినీ పలుకరించే మాస్టర్ గారు, ఆయనకు అత్యంత ప్రీతిపాత్రమైన అభ్యాసుల కన్నీటి నడుమ నిశ్శబ్ధముగా పడుకొని ఉండుట, మాస్టర్‌గారి కాటేజ్‌లో ప్రవేశించే అభ్యాసులందరికీ కంటతడి పెట్టించింది. వారి మనోహరమైన రూపమును అలా చూసినంతనే అభ్యాసుల హృదయాలు బాధతో నిండిపోయాయి. మనందరినీ తన అక్కున చేర్చుకొని, మనందరికీ ఎవరి స్థాయిలలో వారికి తగినట్లుగా సహాయంచేస్తూ, లాలిస్తూ, తన కృపను కురిపిస్తూ, మన హృదయాలను ఆనందంతో నింపిన ఆకర్షణీయమైన, అభిమానవంతమైన వ్యక్తిత్వంగల గురువర్యులు ఇక లేరు అనే ఆలోచన హృదయ విదారకంగా ఉన్నది.

ప్రకృతి కూడా బాధాతప్త హృదయాలకు మందు రాస్తూ, స్వస్థత చేకూర్చుతున్నట్లుగా, తన చల్లని గాలులను ప్రసరించడమువలన, ఆశ్రమములో వాతావరణం చాలా నిశ్శబ్ధముగా, ప్రశాంతముగా ఉన్నది. సాయంత్రము 5 గంటలకు సోదరులు కమలేష్ గారు ధ్యానమందిరములో ఇచ్చిన సిట్టింగ్, బాధాతప్త హృదయాలలో చాలా శాంతిని, ప్రశాంతతను తీసుకొచ్చింది.
తరువాతి రోజు ఉదయం, సత్సంగానంతరము, తేజోమయలోకమునుండి గురువర్యులు ఇచ్చిన సందేశాన్ని ధ్యానమందిరములో చదవబడినది. అందరూ మాస్టర్‌గారి శాశ్వత ఉనికిని, భౌతికపరమైన బాధలనుండి ఆయన విముక్తి పొందడాన్ని, మనందరి బాధలను తొలగించడానికి దైవికమైన కృపను మనలో ప్రవేశపెట్టడము మరియు మన హృదయములను శాంతి, బలము, ప్రేమ, కృతజ్ఞత, ఆయన బోధనలను పాటించేందుకు కావలసిన పట్టుదల, మన ఆధ్యాత్మిక లక్ష్యమును చేరుకొని, ఆధ్యాత్మిక గురువర్యులలో లయము కావడము అనే అంశాలని అనుభూతి చెందారు.
కమలేష్ డి. పటేల్‌గారిని చారీజీగారి ఆధ్యాత్మిక వారసునిగా, శ్రీ రామచంద్ర మిషన్ ప్రెసిడెంట్‌గా అధికారికంగా గుర్తించడానికి, డిసెంబర్ 22వ తారీఖున శ్రీ రామచంద్ర మిషన్ కార్యాచరణ కమిటీ రెండు సమావేశాల్ని నిర్వహించినది.
శ్రీ రామచంద్ర మిషన్ సెక్రటరీ, సోదరులు యు.ఎస్.బాజ్‌పాయ్‌గారు, డిసెంబర్ 23వ తారీఖున, కార్యాచరణ కమిటీ విడుదల చేసిన తీర్మానాల్ని చదివి వినిపించారు. దీని తరువాత, కమలేష్ పటేల్‌గారు అందరిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, మనందరం శ్రీ రామచంద్ర మిషన్ మంచిని కోరి, కలసిమెలసి సామరస్యతతో పనిచేయాలని కోరారు.
తేజోమయలోకమునుండి వచ్చిన సందేశముల ద్వారా "అంతా బాగుంది (All is well)" అని తెలుసుకొన్న తరువాత, బాధతో ఉన్న మనందరి హృదయాలకు స్వాంతన చేకూరడముతోపాటు, ఒకరకమైన ఆహ్లాదానుభూతిని కలిగించింది.
మనందరి హృదయాలలో మాస్టర్‌గారు నివసిస్తారు. ప్రావీణ్యతతో పరాకాష్టకు చేరుకొన్న ఆయన రచనలలో, తమ ఆత్మస్థాయినుండి ప్రసంగించిన సందేశాలు , వీడియోలలో వారు జీవించే ఉంటారు. ఆయన మిషన్‌కు, అభ్యాసులకు సేవలందించిన అభ్యాసులందరి ఇళ్ళల్లో ఉంటారు. ఆధ్యాత్మికాభిలాషులైన మనందరి కోసం నిర్మించి, వాటిని ఏళ్ళపాటు పాణాహుతి శక్తితో నింపిన ఆశ్రమాలలో ఆయన జీవించే ఉంటారు.
ప్రపంచవ్యాప్తంగాఉన్న ఆధ్యాత్మికాభిలాషుల అవసరాలను తీర్చడానికి, ఎంతో ముందుచూపుతో, గొప్ప ఆధ్యాత్మికతను సంతరించుకొన్న గురుపరంపర నుండి కావలసిన శక్తియుక్తులను దీవెనలుగా పొందిన ఒక ఆధ్యాత్మిక వారసునికి (సోదరులు కమలేష్‌గారికి), మిషన్‌ను అప్పజెప్పడంలో,



మాస్టరుగారు కృతకృత్యులయ్యి, మనందరికీ అభయమును ఇవ్వడమువలన, మనము దేనికీ నిరాశపడవలసిన పని లేదు. మనందరం ఇప్పుడు చేయవలసినది ఏమిటంటే, ఆయన (సోదరులు కమలేష్‌గారి) మాట వింటూ, ఆయన పనిలో మన సహకారమును అందిస్తూ, మన ఆధ్యాత్మిక లక్ష్యమును పొందడమే.

# మిషన్‌లో మన గురుదేవుల 50 సంవత్సరాల ప్రస్థానం – ఛాయాచిత్రాల్లో



1972 - రోమ్

1973 - చెన్నై





1984 - చెన్నై



1988 - న్యూ ఢిల్లీ



1989 - బెంగళూరు



1990 - మణపక్కం, చెన్నై



1991 - బెంగళూరు



1992 - మొలెనా, USA



1996 - హైదరాబాద్



2000 - సింగపూర్



1997 - సాంచి



2004 - చండిఘర్

2003 - స్విట్జర్లాండ్



2006 - మలేసియా




2007 - క్రెస్ట్, బెంగళూరు


2008 - నౌకుచియాతల్


2009 - చెన్నై


2010 - చండీఘుర్


2011 - రుద్రపూర్


2013 - ఆగష్టు 15, చెన్నై


2014 - చెన్నై